# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 26 అక్టోబర్ 2024

## పంచలోహ విగ్రహాలు స్వాధీనం

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**

రాజంపేట మండలం చిట్వేల్ రోడ్‌లోని పోలి చెరువు కట్ట పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో పంచలో విగ్రహాల ఎత్తుకెళ్లిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. కడప పట్టణానికి చెందిన షేక్ ముస్తాన్, సయ్యద్ ముస్తాన్ అని నిందితులను శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు డిఎస్‌పి ఎన్.సుధాకర్ వెల్లడించారు. సమావేశంలో రాజంపేట రూరల్ సీఐ రామాంజనేయులు పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా టపాసులు విక్రయిస్తే చర్యలు

- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



**కడప క్రైం, అక్టోబరు 25, ప్రభాతవార్త:**

అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు శుక్రవారం హెచ్చరించారు. సూచించిన బహిరంగ ప్రదేశాలలో నిర్ణీత కొలతల మేరకు ప్రత్యేక షెడ్డులో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలను బాణాసంచా దుకాణాల్లో విక్రయాలకు ఉంచుకోరాదన్నారు. బాణాసంచా అనుమతి లేకుండా నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా తక్షణమే డయల్ 100కు లేదా సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

# అమ్మో......ఆ ల్యాబ్ అంటే భయం

**రాజంపేట,అక్టోబర్ 25,ప్రభాతవవార్త :**

వామ్మో ఆ ల్యాబ్ అంటేనే భయం, ప్రభుత్వ జీతం తీసుకుంటూ లాభం కోసం ప్రైవేటు క్లీనిక్‌లు నడుపుకుంటూ పని తెలియని వారితో పరీక్షలు చేయించి ప్రజల ప్రాణాలతోనే చెలగాటం ఆడుతున్న ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేసే ఉద్యోగి ఉదంతం ఇది. కొన్ని శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగ అధికారుల పరిస్థితి రోజు రోజుకు అక్రమ అన్యాయాలకు అధికంగా వంత పాడుతున్నట్లు తెలుస్తోంది. నిజాయితీ సంపాదన కంటే అక్రమ సంపాదన పట్లే అధికంగా ఆసక్తి చూపి ఆరాటపడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మెడికల్ శాఖలో ఈ తంతు ఎక్కువగా కనపడుతున్నట్లు తెలుస్తోంది. ఇంతవరకు ప్రభుత్వ డాక్టర్లు అక్కడక్కడా ప్రైవేటు ప్రాక్టీసు పెట్టుకునేవవారు. అయితే వీరిని చూసి క్రింది స్థాయి ఉద్యోగులైన ల్యాబ్ టెక్నీషియన్‌లు, ఎక్స్ రేలు, స్కానింగ్‌లు నర్సులుగా పని చేసే వారు కూడా ప్రైవేటు అక్రమాలకు ఆదాయాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఆవు చేలో మేస్తే దూడ గడ్డన మేస్తుందా అన్న చందంగా వారి కంటే మేమేం తక్కువ అన్నట్లు తయారై ప్రైవేటు క్లీనిక్‌లు ప్రారంభించి ప్రభుత్వ డ్యీటీ అయిపోగానే ప్రైవేటుగా ఇలాంటి పనులు చేపట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఎక్కడో కాదు రాజంపేట పట్టణంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి నిర్వహించే ల్యాబ్‌లోని వ్యవహారం పరీక్షల తీరిది. ఈ ఉద్యోగి రైల్వే కోడూరు ప్రభుత్వాసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈయన రాజంపేట పట్టణంలో ప్రైవేట్ గా ల్యాబ్ పెట్టి అనుభవం లేని వారిని అందులో ఉంచి పరీక్షలు నిర్వహించడం, అందులో ఏమీలేదని తెలిసినప్పటికీ మీకు చాలా ప్రమాధకరంగా అన్నీ ఉన్నాయని రిపోర్టు చూసి చేతికి ఇచ్చి వెళ్లినవారిని భయపెడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో గత గురువారం సాయంత్రం ఒంటిమిట్టకు చెందిన మనోహన్ అనే వ్యక్తి పరీక్షలు నిమిత్తం ల్యాబ్ కు వెళ్లి పరీక్షలు చేయించుకున్నట్లు తెలిసింది. ఆయన ముందే గుండె జబ్బు కలిగిన వ్యక్తి ఆయనకు అన్నీ బాగున్నప్పటికీ చాలా ప్రమాదం అని వీరు చేసిన పరీక్షల్లో తెలుపడంతో తీవ్ర భయాందోళనకు గురై ఆయన సృహతప్పి పడిపోయినట్లు తెలిసింది. దీంతో ప్రక్కనే ఉన్న ల్యాబ్‌లో మళ్లీ పరీక్షలు చేయించగా ఏమీ లేవని బాగా భయపడ్డాదని అంతా ఓకే అని రిపోర్టు ఇచ్చారు. ఈ విషయమై ల్యాబ్ ను నడిపే ప్రభుత్వ ఉద్యోగిని ప్రశ్నిస్తే ఒక్కోచోట ఒక్కో రకమైన పరికరాలు ఉంటాయని వాటి ద్వారా రిపోర్టులు తేడా వస్తాయని మా ల్యాబ్‌లో పని చేసే వారికి అనుభవం లేక తెలియకనే అలా చేసి చెప్పారన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి ప్రైవేటు క్లీనిక్ వచ్చా అన్న ప్రశ్నకు తాను చాలా ఎక్స్‌ఫర్ట్ అని ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేటు క్లీనిక్‌లు నడపవచ్చని నేనే కాదు రైల్వే కోడూరు ఆసుపత్రిలో పని చేసే పెద్ద డాక్టర్లు మొదలుకొని కింది స్థాయి నర్సులు, టెక్నీషియన్ల వరకు అందరూ క్లీనిక్‌లు పెట్టుకొని నడుపుతున్నట్లు ప్రభుత్వ ఉద్యోగి అయిన ప్రైవేట్ ల్యాబ్ నడిపే ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడే భరత్ ల్యాబ్ ప్రొపైటర్ అబ్దుల్ రషీద్ తెలిపారు.



## శ్రీ వెంకటేశ్వర పశు వైద్యశాఖ అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



తనకు మూగజీవులంటే అభిమానమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. మండలంలోని గోపవరం పంచాయతీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ కాలేజీలో శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటి వారి ఆధ్వర్యంలో గత 3రోజులుగా జరుగుతున్న జాతీయ సదస్సులో మూడవ రోజు శుక్రవారం ముగింపు సమావేశానికి విశిష్ఠ అతిథిగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఏర్పాటుచేసిన పశు వైద్యశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన మాటను మన్నించి ఇక్కడ పశువైద్య శాల నెలకొల్పటం, గతంలో ఇక్కడి పశువైద్య శాల ప్రొద్దుటూరు పాలకేంద్రం నుండి గోపవరానికి తరలించిన తీరును అక్కడికి వచ్చిన ప్రొఫెసర్లకు, డాక్టర్లకు, విధ్యార్థులకు ఎమ్మెల్యే వరద గుర్తుచేస్తూ ఒకానొక సంధర్భంగా కన్నీటి భావోద్వేగానికి గురయ్యారు. నాడు తాను తీసుకున్న నిర్ణయం ద్వారా వేలాది మంది విధ్యార్థులు ఇక్కడ వెటర్నరీ డాక్టర్లుగా శిక్షణ పొంది పశు వికాసానికి తోడ్పాడుతూ మూగజీవాలకు సేవ చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ జెవి రమణ, డాక్టర్ డివిఆర్ ప్రకాష్ రావు న్యూ ఢిల్లి, డాక్టర్ ఉమేష్ చంద్ర శర్మ, ప్రొఫెసర్ అండ్ డాక్టర్ కే.వీరబ్రహ్మయ్య, ప్రెసిడెంట్ ఆఫ్ ఎస్.వి.ఎస్.బి.టి డాక్టర్ ఏజే ధమని, ప్రెసిడెంట్ డాక్టర్ సిహెచ్ శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజాకిశోర్, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కుట్రలో భాగమే జగన్‌పై షర్మిలమ్మ వ్యాఖ్యలు

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ధ్వజం

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుట్రలో భాగంగానే వైయస్ జగన్‌మోహన్ రెడ్డిపై వైయస్ షర్మిల వ్యాఖ్యలు చేసిందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక పోరెడ్డి నరసింహా రెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో ప్రతి కుటుంబంలో కుటుంబ సభ్యుల సమస్యలు ఉంటాయన్నారు. కానీ రాష్ట్ర ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో ఉన్నదూ లేని కుటుంబ సభ్యులను వైయస్ షర్మిలమ్మ బజారుకెక్కించారని విమర్శించారు. తన తండ్రి డాక్టర్ వైయస్సార్ మరణించిన 14ఏళ్ల తర్వాత తండ్రి ఆస్థి ఎక్కడి నుంచి వస్తుందని ఆయన షర్మిలమ్మను సూటిగా ప్రశ్నించారు. డాక్టర్ వైయస్సార్ బతికుండగానే తన పిల్లలకు ఆస్తులు పంపిణీ సమానంగా చేశారని తెలిపారు. కానీ జగన్ చెల్లిపై ఉన్న ప్రేమతో తాను సంపాదించిన ఆస్థిలో సరస్వతి పవర్ కంపెనీ షేర్లను 100%షర్మిలమ్మకే కేటాయిస్తూ ఆస్థి పేరుతో 49% గిఫ్ట్ డిడ్ పేరుతో 51%కేటాయిస్తూ ఒప్పందం చేసుకున్నారన్నారు. ఈ ఒప్పంద పత్రంలో సరస్వతి పవర్ కంపెనీ ఈడి స్వాధీనంలో ఉందని కోర్టు కేసులు పూర్తి అయ్యేంతవరకు బదలాయింపు జరగదని పొందుపరిచిన సంగతి గుర్తు చేశారు. కానీ వైయస్ షర్మిలమ్మ కుట్ర చేసి ఆ ఆస్తులను బదలాయింపు చేసే ప్రయత్నం చేస్తుందని గమనించిన జగన్ కోర్టు ధిక్కారం క్రిందకు వస్తుందని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్‌కు పిటిషన్ వేశారన్నారు. జగన్ సంపాదించిన ఆస్థిలోనే కొంత భాగం ప్రేమ అభిమానంతో చెల్లి షర్మిలమ్మకు బదలాయించడమే ప్రశంసించదగ్గ విశయం అన్నారు. జగన్ సంపాదించుకున్న ఆస్థిలో చెల్లి షర్మిలమ్మకు ఇచ్చిన ఆస్థిని కోర్టు కేసులు పూర్తి అయిన తర్వాతనే బదలాయింపు చేయాలని ట్రిబ్యునల్‌కు వెళ్లారన్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని చంద్రబాబు మరికొందరు కుట్ర చేసి షర్మిలమ్మను పావుగా వాడుకొని జగన్‌ను అంతమొందించే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని నమ్ముకొని రాష్ట్రంలో కోటి కుటుంబాలు ఉన్నాయని జగన్‌కు ఏదైనా జరిగితే రోడ్డున పడతాయని అన్నారు. జగన్‌ను కుట్రదారుల నుండి కాపాడుకునే బాధ్యత తమ అందరిపై ఉందని అందుకు దేనికైనా సిద్ధమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఎన్నికల హామీలను ప్రశ్నించాల్సిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలమ్మ ప్రతిపక్ష పార్టీ నేత జగన్‌పై విమర్శలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, గుర్రం లావణ్య, మన్నే సత్యం, బిసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ, ఉప్పర మురళీ తదితరులు పాల్గొన్నారు.

## శనివారం నుండి టీడీపీ సభ్యత్వ నమోదు

**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



శనివారం నుండి టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలు కానున్నదని, ఉదయం 11గంటలకు టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని, కావున పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, క్రియాశీలక కార్యకర్తలతో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు, భారీగా సభ్యత్వాల నమోదు లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌గా ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి సీఎం చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని ఆయన అన్నారు. కావున 2024–2026 సంవత్సరానికి గాను టిడిపి సభ్యత్వాలు పొందదలచిన వారు ఆన్‌లైన్ ద్వారా కానీ, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వచ్చి తమ సభ్యత్వాలను పొందవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ రోడ్డులోని టిడిపి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వంతో బంగారు భవిష్యత్తుకు భరోసా

జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీలో సభ్యత్వ నమోదు కార్యకర్తల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు అన్నారు. శుక్రవారం స్థానిక పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్యకర్తల భవిష్యత్తుకు ఎల్లప్పుడు విలువ నిచ్చే టిడిపి పార్టీలో సభ్యునిగా చేరడం అంటే వారి భవిష్యత్తుకు భరోసా ఏర్పాటుచేసుకోవడమే అని అన్నారు. 26వ తేది నుండి సభ్యత్వ నమోదులో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలు కూడ పాల్గొని సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి టిడిపి సభ్యత్వం పొందితే వారికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది టిడిపి నాయకులు, కార్యకర్తలతో పాటు అధినేత చంద్రబాబు భరోసా ఉన్నట్లేనని పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలంలోని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. కార్యకర్తల కష్టనష్టాలలో ఎల్లప్పుడు అండగా ఉండే పార్టీలో కుటుంబ సభ్యునిగా చేరు అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి

# విస్తృతంగా డ్రోన్ల వినియోగం

- సామాన్యులకు న్యాయం జరిగేలా చూడాలి

- సమీక్షా సమావేశంలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



**కడప క్రైం, అక్టోబరు 25, ప్రభాతవార్త:**

పోలీసు స్టేషన్‌కు వచ్చే సామాన్యుల ఫిర్యాదులకు తక్షణం స్పందించి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, మెడికల్ షాపులలో అక్రమంగా విక్రయించే మత్తు కలిగించే మాత్రల విక్రయాలపై నిఘా ఉంచి దాడులు నిర్వహించాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ల ద్వారా నిఘా ఉంచి దాడులు ఉధృతం చేయాలని ఆదేశించారు. సమర్ధవంతంగా ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు డ్రోన్లను వినియోగించాలన్నారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం తగదని, చర్యలు తప్పవని హెచ్చరించారు. పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ నిబంధనల మేరకు అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, ఇతర దుకాణాలు, లాడ్జీలు, హోటళ్లు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలలో పోలీసుల విధులు, దర్యాప్తు విధానం తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్‌బాబు, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకట కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి, కడప వన్‌టౌన్ సీఐ రామకృష్ణ, చిన్నచౌకు సీఐ తేజోమూర్తి, తాలూకా సీఐ వెంకటేశ్వర్లు, చెన్నూరు సీఐ పురుషోత్తం రాజు, సి.కె.దిన్నె సీఐ శివశంకర్ నాయక్ పాల్గొన్నారు.

## శానిటరీ సెక్రటరీ పై మండిపడ్డ మున్సిపల్ చైర్మన్

:నేను చెప్పినవారికి పనిచేయవా? : అంత అహంకారమా..!

: అందరి సమక్షంలో సెక్రటరిపై తిట్ల పురాణం

**బద్వేలు, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**

మున్సిపాలిటీలోని మడకలవారిపల్లె సచివాలయంలో పనిచేస్తున్న శానిటరీ సెక్రటరీపై మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి మండిపడ్డారు. మరణ ధృవీకరణ సర్టిఫికెట్ జారీలో సెక్రటరీ నిర్లక్ష్యం చూపారని నేను చెప్పినా కూడా నిర్లక్ష్యం చూపుతావా, ఎంత అహంకారం నీకు పనిచేయాలని ఉందా, లేదా అని పలువురి సమక్షంలో తిట్ల పురాణం మొదలుపెట్టినట్లు సమాచారం. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి ఇంటి సమీపంలో ఒక డెత్ సర్టిఫికెట్ జారీ చేయాలని శానిటరీ సెక్రటరీని కోరినట్లు తెలిసింది. అయితే చనిపోయిన కొద్దిరోజులకు సచివాలయం ద్వారా సర్టిఫికెట్ జారీ అవుతుందని ఆలస్యమైతే ఆర్డీవో కార్యాలయం నుంచి రావలసి వస్తుందని నేను చేసేదేమి లేదని శానిటరీ సెక్రటరీ చెప్పినప్పటికీ మున్సిపల్ చైర్మన్ వినకుండా వారిపై మండిపడినట్లు తెలిసింది. అందరూ చూస్తుండగానే ఈ వ్యవహారం చోటు చేసుకోవడంతో సెక్రటరీ అసహనానికి గురయ్యారు. అంతేకాకుండా తన చేతిలో లేని పనిని తాను ఎలా చేయగలనని జవాబిచ్చినా చైర్మన్ వినకుండా తిట్టడంతో చిన్నపాటి గొడవ చోటు చేసుకుంది. సచివాలయ ఉద్యోగికి చైర్మన్ మధ్య జరిగిన ఘర్షణ పెరగకుండా ఉండేలా కమిషనర్ సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే ఇదంతా జరుగుతున్న తీరును సచివాలయ ఉద్యోగులు గమనించి శానిటరీ సెక్రటరీకి మద్దతుగా మాట్లాడడంతో చైర్మన్‌కు, సచివాలయ ఉద్యోగులకు మధ్య మాటామాటా పెరిగింది. గొడవను పెద్దది చేయకుండా ఉండేందుకు ఉద్యోగులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు.

## ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మానవతా కుటుంబ సభ్యులు

**రాయచోటి, అక్టోబరు 25, ప్రభాతవార్త:**



రాయచోటి ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డిని ట్రాఫిక్ పీఎస్‌లో మానవతా కుటుంబ సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాత, పూలబొకేతో సన్మానించి మెమెంటో, జ్ఞాపికతో పాటు డైరెక్టరీని అందేశారు. మానవతా ఛైర్మన్, ప్రతిభా కాలేజీ కరస్పాండెంట్ అరమాటి శివగంగరెడ్డి, గౌరవ సలహాదారులు వెంకటరమణ, డైరెక్టర్ రామచంద్రారెడ్డి, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, మానవతా అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్‌బాషా, సెక్రటరీ జైచంద్రారెడ్డి, కన్వీనర్ వెంకటరామిరెడ్డి, ట్రెజరర్ మురళీమోహన్‌లు ఆదివారం జరిగే మానవతా ఆత్మీయ సమావేశానికి అతిథిగా హాజరుకావాలని కోరారు. మానవతా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని అటువంటి కార్యక్రమాల్లో మమ్మల్ని కూడా భాగస్వాములు చేయడం చాలా ఆనందంగా ఉందని సీఐ తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం కీలకపాత్ర

బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**



రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం కీలకపాత్ర పోషిస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధానికి రైలు మార్గం కేంద్రం ఆమోదం డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఇది సాధ్యం అయిందన్నారు. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో రాష్ట్ర రాజధానికి రైలు కనెక్టివిటిని ఆమోదం తెలపడం చాలా శుభపరిణామం అన్నారు. ఈ కొత్త మార్గం 160కిలోమీటర్ల వేగంతో రైళ్ల రాకపోకలు సాగించే విధంగా సెమీ హై స్పీడ్ కారిడార్‌గా నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కృపానదిపై 3.2 కి.మీ మేర రైల్వే వంతెన నిర్మాణం, 2,245 కోట్లతో 57 కి.మీ రైల్వేలైన్ నిర్మాణం, ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు కొత్త రైల్వే లైన్‌కు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి వర్గానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి పట్ల బిజెపి ఎంత చిత్తశుద్ధి ఉందో దీనిని బట్టి అర్థమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యచంద్ర, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్‌కుమార్, బిజెపి నాయకులు సుబ్రమణ్యం నాయుడు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవంబరు 14న నిర్వహించే పేరెంట్స్ టీచర్ల మెగా సమావేశానికి పక్కాగా ముందస్తు ఏర్పాట్లు చేయాలి

**రాయచోటి, అక్టోబరు 25, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు నవంబరు 14న జిల్లాలో నిర్వహించే పేరెంట్స్ టీచర్ల మెగా సమావేశానికి ముందస్తు ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విద్యాశాఖాధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి మెగా డీఎస్సీ నవంబరు 14న పేరెంట్స్ టీచర్ల మెగా సమావేశం, విద్యార్థులకు అపార్ యూనిక్ ఐడీ జారీ తదితర అంశాలలో రాష్ట్ర ప్రభుత్వ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి కోన శశిధర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ నిర్వహణలో ఎక్కడ పొరపాట్లకు తావు లేకుండా పటిష్టంగా నిర్వహించాలన్నారు. అలాగే పాత బకాయిల అంశంలో కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఒకే దేశం–ఒక విద్యార్థి ఐడీ కింద 1 నుంచి 10 వరకు చదువుతున్న విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) యూనిక్ ఐడీ జారీ కోసం ఖచ్చితమైన డేటా రూపొందించాలని ఆదేశించారు. నవంబరు 14న మెగా పేరెంట్స్ టీచర్ల సమావేశాన్ని నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు అన్నీ పూర్తి చేసఉకోవాలని పేర్కొన్నారు. వీసీ అనంతరం విద్యాశాఖాధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని మెగా పేరెంట్స్ టీచర్ల సమావేశం నిర్వహించాలని విద్యార్థులకు జారీ చేయనున్న యూనిక్ ఐడీ నిమిత్తం కచ్చితమైన డేటా రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన మేరకు మెగా డీఎస్సీకి సంబంధించిన రోస్టర్ కమిటీ ఏర్పాటుకు తగు చర్యలు తతీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు మెఘస్వరూప్, నైదియా దేవి, ఆర్డీవో రంగస్వామి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు విద్యా సంస్థల్లో అక్రిడిటేషన్ కలిగిన పేద జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, అక్టోబరు 25, ప్రభాతవార్త:**



ప్రైవేటు విద్యాసంస్థల్లో అక్రిడిటేషన్ కలిగిన పేద జర్నలిసస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అక్రిడిటేషన్ కలిగిన పేద జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీపై ఆదేశాల పత్రాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ చేతుల మీదుగా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 10వ తేదితో

# ముగియనున్న రెవెన్యూ సదస్సు

**కాశినాయన , అక్టోబరు 25( ప్రభాతావార్త):**

మండలంలో ఈ నెల 18వ నుంచి జరుగుతున్న రెవెన్యూ సదస్సులు డిసెంబర్ 10వ తేదితో మగియనున్నట్లు , దీనిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు వెంకటసుబ్బయ్య తెలిపారు. శుక్రవారం నిర్వహించిన గంగన్నపల్లె గ్రామ సదస్సులో రీ సర్వేపై పలు వినతులు స్వీకరించిన ఆయన నేడు కూడా సదస్సు సదరు గ్రామంలో జరుగుతుందన్నారు. అలాగే 29వ తేది గొంటువారిపల్లె, 30వ తేదిపిట్టిగుంట, నవంబర్ 1, 2న ఓబులాపురం, 5వ తేది వెంగళంపల్లి, 6న వంకమర్రి, 7,8 తేదిలలో అక్కంగుండ్ల ప్రాంతాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో డిప్యూటి తహశీల్దారు, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 23 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

సిద్దవటం, అక్టోబరు 25, ప్రభాతవార్త:



సిద్దవటం రేంజ్ పరిధిలోని మద్దూరు బీటులో అనుమానాస్పద ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహిస్తుండగా రాబడిన సమాచారం మేరకు మద్దూరు బీటులో శుక్రవారం తెల్లవారుజామున 23 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. సిద్వటం అటవీ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కొందరు ఎర్రచందనం దుంగలు మోస్తూ కనిపించారని వెంటనే తమ సిబ్బందితో వారిని చుట్టుముట్టగా ఇద్దరు తమిళ కూలీలను అదుపులోకి తీసుకున్నామని 8 మంది పారిపోయారని పట్టుబడ్డ ముద్దాయిలు రంగస్వామి, భూపాలన్‌గా గుర్తించామన్నారు. అలాగే ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన దుంగలు రూ.1.58లక్షలు విలువ ఉంటుందన్నారు. ముద్దాయిలను వైద్య పరీక్షల నిమిత్తం తిరుపతి కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఫారెస్ట్ రేంజర్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ సురేష్, ఎఫ్‌బీవోలు విశ్వనాథ్‌రెడ్డి, దీపిక అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మందపల్లిలో రెవెన్యూ గ్రామసభ

సిద్దవటం, అక్టోబరు 25, ప్రభాతవార్త:



సిద్దవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిదిలోని మందపల్లి రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం పెద్దపల్లి గ్రామ పంచాయతీ సచివాలయంలో గ్రామ సర్పంచ్ తొర్ర చిన్నక్క ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. మందపల్లి గ్రామ పొలాలు ఇటీవల ఉద్దిమడుగు మునగ ప్రాంతానికి భూములు కోల్పోవడం జరిగిందని వాటికి నష్టపరిహారం చెల్లించకుండా భూములు ఆన్‌లైన్‌లో తొలగించడం జరిగిందని మందపల్లి గ్రామ రైతులు ఎమ్మార్వో దృష్టికి తీసుకురావడంతో తహసీల్దారు ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ రమాదేవి, గ్రామ సర్పంచ్ ప్రతినిధి టి.ప్రతాప్‌నాయుడు, ఉపసర్పంచ్ ప్రతినిధి నాగ నరసింహారెడ్డి, వీఆర్వో శ్యాంబాబు, రెవెన్యూ సిబ్బంది, మందపల్లి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే గ్రామాలలో రెవెన్యూ సదస్సులు

ముద్దనూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని ఆరవేటి పల్లె గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని ఎమ్మార్వో వరదకిషోర్ రెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి గ్రామంలోని రైతులతో మాట్లాడి వారి సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించి గత ప్రభుత్వం రీ సర్వే నిర్వహించిన కార్యక్రమంలోని తప్పులను సరి దిద్దుకునేందుకు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి 15రోజుల లోపల పరిష్కరిస్తామని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుజిత్, మండల సర్వేయర్ యశో వర్ధన్ రాజు, వీఆర్వో చందన, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మినుము పంటను పరిశీలన

ముద్దనూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని యామవరం గ్రామంలో రైతులు సాగుచేసిన మినుము పంటను శుక్రవారం పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి. వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతులు టి.గంగాధర్, పురుషోత్తం, అంకిరెడ్డి, గంగిరెడ్డి రైతులు సిద్దార్ధ సీడ్స్ కంపెనీకి చెందిన వైభవ్ ఎస్‌బిజి 38రకం మినుము పంట సాగు చేసినట్లు తెలిపారు. అయితే పంట మొత్తం రసం పీల్చే పురుగులు అశించిందని రైతులు రసం పీల్చే పురుగుల ఉధృతిని మొదటి దశలోనే గుర్తించి అరికట్టాలని కోరారు. ఈ తెగులు ఆశించకుండా ఉండాలంటే ముందు జాగ్రత్తగా పల్లాకు తెగులు తట్టుకునే రకాలను సాగు చేసుకుంటే రైతుకు నష్టం వాటిల్లదని తెలిపారు. అలాగే పల్లాకు సోకిన మొక్కలు అక్కడక్కడ కనిపించిన వెంటనే రైతులు వాటిని పీకివేసి ఒక చోట పెట్టి కాల్చి వేయాలని లేదా ఏరివేసి నాశనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యమ్‌పిఈఓబి గంగయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

యర్రగుంట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



మున్సిపాల్టీ పరిధిలో పన్నూ వసూళ్లపై ప్రత్యేద దృష్టి సారించినట్లు మున్సిపల్ కమీషనర్ శేషఫణి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను సుమారు రూ.4కోట్లు పన్ను డిమాండ్ ఉందన్నారు. ఇప్పటివరకూ రూ.1కోటి పన్నులు వసూల్ అయినట్లు తెలియజేశారు. ఇంకా రూ.3కోట్లు వసూళ్ల కావాల్సి ఉందన్నారు. ఇందులో రూ.1కోటి ఐలా పన్ను రావాల్సి ఉంది అన్నారు. కానీ ఈ ఐలా పన్ను రద్దు కోసం గవర్నమెంట్‌కు ప్రతిపాదన పంపినట్లు తెలిపారు. ఇప్పటికే పలు బృందాలు నీటి పన్ను ఇంటి పన్ను వసూళ్లపై ఇంటింటికి తిరుగుతున్నారన్నారు. మార్చి నాటికి పన్ను వసూళ్ల కోసం కృషి చేస్తున్నామన్నారు.

## ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



యర్రగుంట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఉమా మహేశ్వర్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. హెల్త్ ఇండికేటర్స్ సచివాలయం ప్రకారం రివ్యూ నిర్వహించి 100% చేయాలని తెలిపారు. ప్రజల డెలివరీస్ ఇంప్రూవ్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు, వాటిపై అవగాహణ కల్పించాలని, నిరోధక టీకాల కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గణేష్ రెడ్డి, సాయి చరిత రెడ్డి, జిల్లా వైద్య సిబ్బంది ప్రసాద్, లక్ష్మయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ నాగమణి రెడ్డి, సూపర్‌వైజర్ సుభద్ర, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయరాదు

పెనగలూరు,అక్టోబర్25,ప్రభాతవవార్త :

విధ్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయరాదు అని ఎస్సై రవి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక ఏపీ మోడల్ పాఠశాలలో విధ్యార్థులకు సైబర్ క్రైం, యువత పాత్ర అన్న అంశం మీద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన విధ్యార్థులకు సైబర్ క్రైం, యువత పాత్ర, ఎన్విరాన్మెంట్ ప్రొడక్షన్ లో పోలీసుల పాత్ర అన్న అంశంపై రాత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విధ్యార్థులు క్రైం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. భవిష్యత్ గురించి తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంమలో పాఠశాల ప్రిన్సిపాల్ సహజ బ్లెస్సీ, ఏయస్ఐ రాముడు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అమర వీరుడు కుటుంబ సభ్యులకు సత్కారం



ముద్దనూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

ముద్దనూరు టౌన్‌లోని మేజర్ గ్రామ పంచాయతీ సచివాలయం శుక్రవారం నాడు కడప 11వ బెటాలియన్ ఇన్స్‌స్పెక్టర్ కె.వి రమణ ఆధ్వర్యంలో సీఐ దస్తగిరి శామ్యూల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ మండలంలోని శెట్టివారి పల్లె గ్రామానికి చెందిన శామ్యూల్ విధి నిర్వహణలో దేశం, రాష్ట్రం కోసం ప్రాణాలు కోల్పోయి అమర వీరుడయ్యాడని కొనిఆడారు. బెటాలియన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది కానిస్టేబుల్ శామ్యూల్‌కు నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు సాంబశివారెడ్డి, మహిళా పోలీసులు ఆకాంక్ష, శివజ్యోతి, పోలీసులు, కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి శాశ్వత కళ్యాణ ఉభయదాతలకు ఆహ్వానం

బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మాస కళ్యాణ మహోత్సవమును ప్రతి నెల శుద్ద ద్వాదశి రోజున చేయుటకు నిర్ణయించడం జరిగిందని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్‌బాలాజీ తెలియజేశారు. ఈ కళ్యాణ మహోత్సవమును చేయించదలచిన భక్తులు, శాశ్వత చందాదారులుగా చేరుటకు లక్ష రూపాయలు నిర్ణయించారు. స్వామివారి భక్తులు శాశ్వత ఉభయదాతలుగా చేరుటకు స్వామివారి పేరు మీద లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి శాశ్వత ఉభయదాతలూ చేరి స్వామివారి కృపకు పాత్రులు కాగలరన్నారు. ఈ డిపాజిట్లను నేరుగా దేవస్థాన కార్యాలయం నందు కానీ, దేవస్థాన వారి బ్యాంక్ నెంబర్లకు డిపాజిట్ చేయవచ్చున్నారు. వివరాలకు 9502986023, 9652216023 నంబర్లకు ఫోన్‌చేసి సంప్రదించగలరన్నారు.

## ఉచిత ఇసుక మంజూరు చేయండి

– మండల తహసీల్దారుకు వినతిపత్రం



సిద్దవటం, అక్టోబరు 25, ప్రభాతవార్త:

రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు గృహ నిర్మాణాలకు ఉచితంగా ఇసుక తీసుకెళ్లొచ్చని ఆదేశించినా సిద్దవటం మండలంలో అమలు కాలేదని కొంత మంది కార్మికులు శుక్రవారం సిద్దవటం మండల తహసీల్దారు మురాద్‌షా వలీకి పెద్దపల్లి గ్రామ సచివాలయం రెవెన్యూ గ్రామ సభలో వినతిపత్రం సమర్పించారు. ఈసందర్బంగా మండల తహసీల్దారు మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు ఉచిత ఇసుక పాలసీపై మాకు ఎటువంటి సమాచారం పై అధికారుల నుంచి రాలేదని మైనింగ్‌శాఖ డిపార్ట్‌మెంట్ నుంచి పూర్తి వివరాలు తీసుకొని ఉచిత ఇసుక పాలసీపై తెలియజేస్తామన్నారు.

## ప్రతి నీటి చుక్కను ఒడిసి పడదాం

సిద్దవటం, అక్టోబరు 25, ప్రభాతవార్త:



ప్రతి నీటి చుక్కను ఒడిసిపడేటట్లు నీటిని వృథా కాకుండా ప్రతి ఒక్కరూ మీ గృహాల వద్ద ఇంకుడు గుంతలు అమర్చుకోవాలని మండల కేంద్రమైన సిద్దవటం ఉపాధి హామీ కార్యాలయంలో శుక్రవారం ఏపీవో నరసింహులు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలకు వెయ్యి ఇంకుడు గుంతలు మంజూరయ్యాయని 2024-25 ఆర్థిక సంవత్సరంలో భాగంగా ప్రతి నీటి చుక్క వృథా కాకుండా ఇంకుడు గుంతలు అమలయ్యేలా ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేస్తామని ఉపాధి జాబ్‌కార్డు ఉన్న వారు అరఉ్హలని సమీప గ్రామ సచివాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు.

## కార్తిక మాసం ఏర్పాట్లపై సమావేశం



పెండ్లిమర్రి, అక్టోబరు 25, ప్రభాతవార్త:

వచ్చే నెల 3వ తేదీ నుంచి కార్తీక మాసం పొలతల క్షేత్రంలో శుక్రవారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ ఈవో కృష్ణ నాయక్ మాట్లాడుతూ పొలతలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు లోను కాకుండా వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. కోనేర్ల వద్ద చిన్న పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ గురించి సీఐ చల్లని దొర మాట్లాడుతూ పొలతలకు వచ్చే భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నామయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు అనురాధ, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, సింగపూర్ రాజారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తికి గాయాలు

పెండ్లిమర్రి, అక్టోబరు 25, ప్రభాతవార్త:



మండలంలోని కొండూరు హరిజనవాడకు చెందిన వరపుత్రుడు ఇంట్లో శుక్రవారం గ్యాస్ సిలిండర్ ప్రమాదవశాత్తు పేలి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి వివరాల మేరకు గ్యాస్ వెలిగిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుందని ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తు సామగ్రి పూర్తిగా కాలిపోయిందన్నారు. ఇంటి పైకప్పు గోడలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయని ప్రభుత్వం తమను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## రోడ్డు పక్కన నిలబడి ఉన్నా..

లారీ ఢీ కొని దారుణం..

రాజంపేట అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

విధి పగబట్టింది. లారీ రూపంలో దారుణం చేసింది. పాపం ఉద్యోగానికి వెళుతున్న ఓ మేనేజర్ కాలు విరిగిపోయింది. విషాధ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి..అయ్యవారి పల్లె గ్రామానికి చెందిన విక్రమ్ రాజంపేటలో పట్టణంలోని సత్య దుకాణంలో పనిచేస్తున్నాడు. విధి నిర్వాహణలో భాగంగా గ్రామం నుండి రాజంపేటకు బయలుదేరాడు. ఊటుకూరు మలుపులో ఫోన్ రావడంతో మోటార్ బైక్ నిలిపి మాట్లాడుతూ ఉన్నాడు. ఈ సమయంలో బళ్లారి నుంచి తిరుపతి వైపు వెళ్తున్న లారీ ఢీ కొనడంతో కాలు విరిగి పక్కన పడిపోయింది. ఈ విషాధ సంఘటనతో స్థానికులు భీతిల్లి పోయారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని విక్రమ్‌కు నీరు తాపించి వెంటనే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పురుగు మందు దుకాణాల తనిఖీ

దువ్వూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులోని పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అమర్‌నాధ్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న పురుగుమందులు వ్యవసాయ చట్ట నిబంధనల మేరకు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా పలు పురుగు మందులకు సంబంధించి శాంలిల్స్‌ను సేకరించి నాణ్యతా పరీక్షలు పరిశీలించేందుకు తిరుపతి ల్యాబ్‌కు పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాదారులు రైతులకు నాణ్యత గల పురుగు మందులు విక్రయించాలని, బయో మందులు విక్రయించరాదని పేర్కొన్నారు. రైతులు మందులు కొనుగోలు చేసే సమయంలో రసీదులు తప్పనిసరిగా తీసుకున్నచో ప్రయోజనం ఉంటుందని తెలిపారు.

## సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలి

దువ్వూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



రేషన్ దుకాణాలకు వచ్చే బియ్యం, కంది పప్పు వంటి నిత్యావసర వస్తువుల సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ ఇక్బాల్ బాష అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోచి చౌక దుకాణాపు డీలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. వినియోగదారులకు పంపిణీ చేసే సమయంలో తూకాల్లో తేడాలు ఉండరాదని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టకి తీసుకువస్తే పై అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి తహసీల్దార్ కరీముల్లా, ఆర్ఐ జాన్సన్, డీలర్లు పాల్గొన్నారు.

## పశుగణన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి

రాజంపేట అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



అఖిల బారత పశుగణన కార్యక్రమాన్ని పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అధికారి డాక్టర్ గుణశేఖర్ సంవర్ధక శాఖ పిల్లై కోరారు. శుక్రవారం స్థానిక డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పశువర్ధక శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరు ఈనెల 28వరకు గ్రామాల్లో పర్యటించి పశువుల గణను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. దీని వల్ల రైతులు ఎంతో లబ్ది పొందుతారని పేర్కొన్నారు. పశుగణణ కార్యక్రమం ఎంతో ప్రధానమైందని అన్నారు. ఈ విశయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా పనిచేయాలని కోరారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే నట్టల నివారణ కార్యక్రమంలో జీవాల పెంపకం దారులు వ్యాధి నోరోధక టీకాలు వేయించుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పశుసంవర్ధఖ శాఖ సంచాలకులు డాక్టర్ సురేష్ రాజు, సహాయ సంచాలకులు డాక్టర్ ప్రతాప్, డాక్టర్ భాగ్యవతి, జేవిలో వరదయ్య, ఎల్ఎస్ఏ బసవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పంటల బీమాకు మంగళం

రాయచోటి, అక్టోబరు 25, ప్రభాతవార్త:



ఉచిత పంటల బీమాకు కూటమి ప్రభుత్వం మంగళం పాడిందని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయం దండగ అంటూ గతంలోనే వ్యాఖ్యానించిన చంద్రబాబు రైతు వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారన్నారు. అన్నదాతలపై పైసా భారం పడకుండా జగన్ ప్రభుత్వం ఐదేళ్లు విజయవంతంగా అమలు చేసిన వైఎస్ఆర్ ఉచిత పంటల బీమాకు తాజాగా మంగళం పాడారన్నారు. 2019కి ముందున్న రైతుల భాగస్వామ్యంతో అమలైన ప్రధానమంత్రి పసల్ బీమా యోజనను అమలు చేయనున్నారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు పూర్తయినా రైతులకు ఎలాంటి సాయం అందించలేదని విమర్శించారు. ఉచిత పంటల బీమా పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బాల్య వివాహాలపై అవగాహన

ఓబులవారిపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త:



బాల్య వివాహాలపైన విద్యార్థి తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలల సరక్షణ అధికారి పి.రామలక్ష్మి మాట్లాడుతూ కంప్యూటర్ల యుగంలో కూడా విద్యార్థులు తల్లిదండ్రులు బాల్య వివాహాలు ప్రోత్సహిస్తున్నారని పట్టణాలలో లేకపోయినా పల్లెల్లో బాల్య వివాహాలు చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బాగా చదివించి ఉన్నతమైన విద్యను అందించాలన్నారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాలలో వివాహం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకురాలు సుజాత, పవిత్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వం విజయవంతం చేయండి

సిద్దవటం, అక్టోబరు 25, ప్రభాతవార్త:

టీడీపీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో కార్యకర్తల శ్రేయస్సే లక్ష్యంగా తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతోందని రాజంపేట పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య తెలిపారు. సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలకు చాలా ప్రయోజనాలను పార్టీ అందిస్తుందని కావునా రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెదేపా తమ్ముళ్లు అందరూ సభ్యత్వ నమోదు చేసఉకోవాలని ఆయన తెలిపారు.

## ఆధునిక శాస్త్ర పితామహుడు డాక్టర్ హోమీజేబాబా



పులివెందుల రూరల్, అక్టోబరు 25, ప్రభాతవార్త ః

దేశంలో ఆధునిక విజ్ఞాన శాస్త్ర పితామహుడు డాక్టర్ హోమీజేబాబా అని, ఆయన దూరదృష్టి, ఆశయం కారణంగానే విజ్ఞానశాస్త్రం అభివృద్ధి చెందిందని యూసీఐఎల్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. శుక్రవారం బాబా 115వ జయంతిని పురస్కరించుకుని అణుశక్తి రంగంలో దేశానికి మార్గదర్శకుడిగా అందించిన సేవలను కొనియాడుతూ వారు నివాళులర్పించారు. యూసీఐఎల్ జీఎం ఎం.ఎస్.రావు, డీజీఎంలు సుమన్‌సర్కార్, కిషోర్‌భగత్‌ల పర్యవేక్షణలో అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డైరెక్టరు, హెడ్ డాక్టర్ భవాణి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యూసీఐఎల్, ఏఎండీ, బార్క్, ఎస్ఎంఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా యంత్ర2కె24 వేడుకలు

పులివెందుల రూరల్, అక్టోబరు 25, ప్రభాతవార్త ః

పులివెందులలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల నందు శుక్రవారం రెండోరోజు యంత్ర 2కె24 జాతీయ సదస్సును ఘనంగా నిర్వహించినట్లు మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ట్రైనరు రాహుల్‌రంజన్ తదితరులు ఎఫ్3 కారు డిజైన్, పనితీరును విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అరుణకాంతి, వైస్ ప్రిన్సిపల్ జి.వి.సుబ్బారెడ్డి, కళాశాల అధ్యాపకులు వై.రామేశ్వరరెడ్డి, ఎం.సూర్యనారాయణరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటరు సి.చంద్రశేఖర్, ఎం.రాజేష్, కె.పవన్‌కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత



బద్వేలు అర్బన్, అక్టోబరు 25( ప్రభాతావార్త):

పట్టణ పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని,ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించి రోడ్లపై ఎలాంటి చెత్త వేయరాదని మీ కోసమే పనిచేసే మన మున్సిపల్ కార్మికులు ఉన్నారని, వారు ప్రతి రోజూ చెత్త బండి మీ ఇంటివద్దకే తీసుకువస్తున్నారన్నారు. దీనిని ప్రతి కుటుంబంవారు సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని అలాగే మొండి బకాయిలు పలువురు సకాలంలో పన్నులు చెల్లించడం వలన పట్టణంలో మరిన్ని మెరుగైన వసతులు కల్పించేందుకు తమ సిబ్బందితో ఎప్పుడూ తాను ముందుంటానని ఆయన తెలిపారు. ఇప్పటికే పలువురికి చెత్త వేయకుండా చెప్పి చర్యలు చేపట్టడం ద్వారా గతంలో కన్నా ప్రస్తుత పరిస్థితులు కాస్త మెరుగ్గా ఉన్నాయని పలువురు తనకు చెప్పడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే శుక్రవారం తోపుడు బండ్ల వ్యాపారులకు చెత్త బుట్టలలో వేసి సాయంత్రం పూట చెత్త సేకరణ వాహనం వచ్చినపుడు అందులోనే వేయాలని సూచించారు. అనంతరం పలువురు పన్ను బకాయిల దారులతో పన్నులు చెల్లించాలని సూచించారు.

## ర్యాగింగ్ చేయడం చట్ట రీత్యా నేరం

కడప లీగల్, అక్టోబరు 25, ప్రభాతవార్త:

రిమ్స్ ఆవరణలో గల వైద్య కళాశాలలో శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ ర్యాగింగ్ చేయడం చట్టరిత్యా నేరమం తదితర అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు కొత్తగా ప్రవేశించిన లేదా జూనియర్ విద్యార్థులను అవమానించడం లేదా వేధించడం వంటివి ఉంటాయి. ఇది తరచుగా ప్రాణాంతకంగా తీసుకుంటుంది. ఇందులో కొత్త వారు మానసిక, శారీరక హింసకు గురవుతారన్నారు. ర్యాగింగ్ చేయడం వల్ల పడే శిక్షలు, జరిమానాలు, చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.సురేఖ, వైస్ ప్రిన్సిపల్ విజయభాస్కర్‌రెడ్డి, డా.సునీల్‌రాజు, రిమ్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ జయరాం, వైద్య విద్యార్థిని విద్యార్థులు అలాగే శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

కడప క్రైం, అక్టోబరు 25, ప్రభాతవార్త:

గంజాయి నిర్మూలనకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు నగరంలోని కొరియర్ కార్యాలయాలు, గోడౌన్‌లలో జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సెల్ (డీఎన్‌సీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవ చేపట్టారు. ఇందులో భాగంగా నగరంలో ఉన్న ట్రాన్స్‌పోర్ట్, కొరియర్, తదితర కార్యాలయాలు, గోడౌన్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణాకు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్శిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో డీఎన్‌సీసీ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేకహోదా, స్టీల్‌ప్లాంటు ఊసేలేదు

పులివెందుల, అక్టోబరు 25, ప్రభాతవార్త ః



రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదా అమలు, కడప స్టాల్‌ప్లాంటు ఊసే లేదని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం పులివెందులలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర విభజన సందర్భంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకహోదాతో పాటు ఇతర హామీలు ప్రకటించిందన్నారు. అయితే దురదృష్టవశాత్తు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయని, దీంతో విభజన హామీలు, ప్రత్యేకహోదాను నీరుగార్చాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేంద్రానికి గులాంగిరి చేసిందని, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. అలాగే ప్రస్తుత సీఎం చంద్రబాబు ప్రత్యేకహోదా గురించి మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం కేంద్రంతో జత కలిసిన కూటమి ప్రభుత్వానికి మంచి అవకాశమని, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యేకహోదాపై కృషి చేయాలన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. లేకుంటే ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిళారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీలు, ఎమ్మెల్యే ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.

## శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలోఘనంగా ఫ్రెషర్స్‌డే

పులివెందుల, అక్టోబరు 25, ప్రభాతవార్త ః

పులివెందులలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్‌డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరు కలిసిమెలిసి చదువుకోవాలని, అలా కాకుండా సీనియర్, జూనియర్ అనే తేడాలు ఉంచుకోకూడదన్నారు. మన కళాశాలలో విద్యార్థులకు సంబంధించి అన్ని వసతులను ఏర్పాటు చేశామన్నారు. అధ్యాపకులు చెప్పే అంశాలను ఆచరణలో పెట్టి బాగా చదువుకుని పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుని అటు కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్మమంలో ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, కళాశాల డైరెక్టరు వెంకట సుబ్బారెడ్డి, ఎ.నీరజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గర్భవతుల వివరాలు 12వారాల్లోనే నమోదు కావాలి

వేంపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త ః

ప్రతి గర్భవతి వివరాలు 12 వారాల్లోనే నమోదు కావాలని డీపీఎంయూ డాక్టర్ ఎ.నాగశశిభూషణ్‌రెడ్డి అన్నారు. తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతుల నమోదు 100శాతం ఉండాలని తెలిపారు. వివరాలు నమోదు చేయడం వలన ప్రమాద గర్భవతులను గుర్తించి త్వరగా చికిత్స అందించవచ్చని తెలిపారు. అభ ఐడీలను ప్రతి గర్భవతికి అనుసంధానం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ స్వాతిసాయి, డాక్టర్ లక్ష్మిప్రియ, హెచ్‌ఈ షపివున్నీసాబేగం, సీహెచ్‌వో వెంకటరత్నం, ఎంపీహెచ్‌ఈవో ఫ కృద్ధీ న్, సూపర్‌వైజరు అరుణాదేవి, సీహెచ్‌వో బసయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## సైబర్‌నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

వేంపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త ః

ప్రతి ఒక్కరు సైబర్‌నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని శ్రీచైతన్య కళాశాల ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో సైబర్‌నేరాల నివారణలో యువత పాత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సుమారు 50మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్సై తిరుపాల్‌నాయక్ ఈ కార్యక్రమానికి విచ్చేసి పరిశీలించారు.

## నైపుణ్యంతో మరిన్ని పతకాలు సాధించాలి

వేంపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త ః

విద్యార్థులు నైపుణ్యంతో మరిన్ని పతకాలు సాధించాలని డైరెక్టరు ప్రొఫెసర్ గుప్తా అన్నారు. సీఎస్ఈ ఈ1 విద్యార్థిని సువర్ణ ఈనెల 14 నుండి 18వరకు గోవాలో జరిగిన 33వ నేషనల్ బెచర్ ప్రెస్ ఛాంపియన్ షిప్‌లో కాంస్య పతకాన్ని సాధించారు. దీంతో డాక్టర్ బాలగోవింద తివారి ఏపీ పవర్‌లిఫ్టింగ్ జట్టు కోచ్, మేనేజరుగా వెళ్లారు.


**ప్రకటన**

అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లె మండలము జాంద్రపల్లె గ్రామం దప్పేపల్లె ప్రాంతాన వెలసిన **శ్రీ రామాలయం దేవస్థానమును** దేవాదాయ చట్టము 30/87 ప్రకారము రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుచున్నాము. సదరు విషయమై ఎవరికైనా అభ్యంతరము ఉన్నట్లయితే ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలోపల అన్నమయ్య జిల్లా రాయచోటి జిల్లా దేవాదాయ అధికారి గారికి లిఖిత పూర్వకముగా తెలియజేయగలరు. **సెల్:9963290073.**

డి. ఆదినారాయణ

ఆలయ నిర్వాహకులు/అర్చకులు

## సమస్యల పరిష్కారమే డయల్‌యువర్ డీఎం

పీలేరు, అక్టోబరు 25 ప్రభాతవార్త:



స్థానిక డిపో కార్యాలయంలో డిపో మేనేజరు బండ్లకు మార్ ఆధ్వర్యంలో శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో మూడు ఫోన్‌కాల్స్ వచ్చాయి. వివరాలు చెన్నారెడ్డి కాలనీ రవి మాట్లాడుతూ తిరుపతి నుంచి రాత్రి 10 గంటల తరువాత పీలేరుకు బస్సులు లేవని తెలిపారు. స్పందించిన డీఎం మాట్లాడుతూ తిరుపతి నుంచి పీలేరుకు చివరి పల్లెవెలుగు బస్సు రాత్రి 8.30గంటల తరువాత ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉంటాయని తెలిపారు. కోటపల్లె వాసి ఎం.గిరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ పుంగనూరుకు పీలేరు నుంచి బస్సు నడపాలని కోరారు. స్పందించిన డీఎం మాట్లాడుతూ పుంగనూరు డిపో వారు రోజుకు మూడు సార్లు నడిచేవిధంగా ఒక సర్వీసును నడుపుతున్నారు. జలాల్‌సాహెబ్ వారిపల్లె నుంచి సయ్యద్‌బాషా మాట్లాడుతూ పీలేరు-రేగళ్లు- కలికిరి వరకు బస్సులు నడపాలని కోరారు. బస్సులు రెండు,మూడు రోజులలో నడుపగలమని తెలియజేశారు.

## రీ సర్వే భూ సమస్యల పరిష్కారాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న మండల రీ సర్వే డి.టి. సుబ్రమణ్యం

పీలేరు, అక్టోబరు 25 ప్రభాతవార్త:

రీ సర్వేలో ఎదురైన భూసమస్యలనుపరిష్కరించుకోవడానికి ప్రభుత్వం కల్పించిన ఈసువర్ణ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీలేరు రీసర్వే డిప్యూటీ తహశీల్దారు సుబ్రమణ్యం తెలిపారు. శుక్రవారం మండలంలోని మద్దెలచెరువు పాలెం రెవెన్యూ గ్రామంలో రీ సర్వేలో వచ్చిన సమస్యల పరిష్కార కార్యక్రమంపై గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు తమ సమస్యలను రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వకంగా అందజేశారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు మాట్లాడుతూ మద్దెలచెరువు రెవెన్యూ గ్రామం పూర్తి విస్తీర్ణం 1020.93 ఎకరాల 914 ఎల్‌పిఎంలు ఉందన్నారు. వివిధ సమస్యలపై రైతులు నుంచి 60 అర్జీలు అందాయన్నారు. ఈకార్యక్రమంలో మండల సర్వేయర్ కిరణ్మయి. పంచాయతీ కార్యదర్శులు ఫరూక్, మహేష్, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో తాగునీటి సమస్యలేకుండా చూడాలి

సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా



పీలేరు, అక్టోబరు 25 ప్రభాతవార్త:

స్థానిక పంచాయతీ కార్యాలయంలో వార్డుమెంబర్లు, పంచాయతీ కార్మికులు మరియు వాటర్‌మెన్‌లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి హబీబ్‌బాషా మాట్లాడుతూ నీటిని సరఫరా చేసే వాటర్‌మెన్‌లు ప్రతిరోజు నీటిని ప్రజలకు అందేలా చర్యలు తీసుకుని ప్రజల నుంచి తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. పట్టణంలో ఎక్కడా తాగునీటి సమస్యలేకుండా చూడాలని వాటర్‌మెన్‌లకు సూచించారు. అలాగే పారిశుద్ధ్యంపై కార్మికులు శ్రద్ధ వహించి పట్టణం పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు సాంబశివారెడ్డి పరమేష్, నాగభూషణం, శ్రీనాథరెడ్డి, విక్టరీ వెంకటరమణారెడ్డి, నాగరాజ,ఆబిద్, సచిన్, మల్లికార్జునరెడ్డి, రమణ, కాలేషా, వాటర్‌మెన్‌లు, కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ యుగంధర్

పీలేరు , అక్టోబరు 25 ప్రభాతవార్త:

విద్యార్థులు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కలలను నిజం చేయడంతో పాటు దేశాభివద్ధికి పాటుపడాలని స్థానిక సీఐ యుగంధర్ తెలిపారు. శుక్రవారం స్థానిక సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్పలితాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ మూడు రోజుల క్రితం స్థానిక మోడల్ కాలనీ సమీపంలో జరిగిన రైలు ప్రమాదంలో మతిచెందిన విద్యార్థుల ఉదంతాన్ని గుర్తుకు చేశారు. పిల్లల భవిష్యత్తు అభివద్ధికి తల్లిదండ్రులతో పాటు అధ్యాపకులు కూడా ఎంతో కషి చేస్తున్నారన్నారు. వారి ఆశలు, మీ ఆశయాలు వథా కాకుండా సమాజ శ్రేయస్సు దేశ అభ్యున్నతి కోరుకుని ముందుకు వెళ్లాలని హితవుపలికారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై బాలకష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు మహిళా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలపై విద్యార్థులకు అవగాహన




చిన్నమండెం,అక్టోబర్ 25, ప్రభాతవార్త:

మండలంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) బ్యాంకులో విద్యార్థులకు బ్యాంకు వ్యవహారాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. స్థానిక ఏపి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో వృత్తి విద్య శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ శిక్షణలో భాగంగా ట్రైనర్ చింతల సాయినాథ్ ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చి బ్యాంకును సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్, సిబ్బంది బ్యాంకింగ్ వ్యవస్థపై అవగాహన కల్పించారు. ఖాతా ఎలా తెరవాలి, డిపాజిట్లు, నగదు ఎలా జమ చేయాలి, నగదు విత్‌డ్రా చేయాలి విద్యార్థులకు తెలియజేశారు. రుణాల రకాలు, డిపాజిట్ల రకాలపై తదితర బ్యాంకు లావాదేవీలను వివరించారు. అలాగే ప్రస్తుతం యుపిఐ, మొబైల్ నెట్ బ్యాంకింగ్ గురించి సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి. రమేష్, ఉపాధ్యాయులు నల్లసాని గోపాల్, ఆరిఫ్, ఇక్బాల్, మోహన్‌రెడ్డి, భాగ్యవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొట్టమొదటి యర్రగుంట్ల మున్సిపల్ చైర్మెన్ మృతి

యర్రగుంట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



పంచాయతీ మొట్టమొదటి చైర్మెన్ హనుమనగుత్తి ముసలయ్య(70) అనారోగ్యంతో కడపలో శుక్రవారం ఉదయం మరణించాడు. ఆయన 2013 నుంచి 2018వరకు యర్రగుంట్ల చైర్మెన్‌గా ఉన్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. బిజెపి నాయకులు దేవగుడి శివనారాయణ రెడ్డి, మేకల హరి ఓబుల్ రెడ్డిలు అంత్యక్రియల్లో కడపలోనే నిర్వహిస్తున్నట్లు బంధు వులు తెలిపారు.

## పశుగణన కార్యక్రమం రైతులకు ఓ వరం..

- సర్పంచ్ ఎ.రెడ్డిరామ్



కలికిరి, అక్టోబరు 25, ప్రభాతవార్త:

పశుసంవర్ధకశాఖ నిర్వహిస్తున్న 21వ పశుగణన కార్యక్రమం రైతులకు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఓ వరం లాంటిదని మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ అన్నారు. 21వ పశుగణన పోస్టర్లను ఆవిష్కరించారు. శుక్రవారం మర్రికుంటపల్లె పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో 21వ పశుగణన కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలికిరి పశుసంవర్ధకశాఖ ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.కె.వెంకట మునినాయుడు హాజరయ్యారు. ఈ 21వ పశుగణన 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకలు అలాగే 16 రకాల జంతువులకు సంబంధించి వివరాలు సేకరించడం జరుగుతుందన్నారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో 10 మంది ఇన్విజిలేటర్లు, ఇద్దరు సూపర్‌వైజర్లతో కార్యక్రమం జరుగుతుందని రైతులు, ప్రజా ప్రతినిధులు, పశువైద్య శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆనంద్‌రెడ్డి, చిన్నరెడ్డయ్య, నాయకులు వెంకటపతి, శ్రీనివాసులు, పలువురు రైతులు, వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## కలికిరి పంచాయతీలో విద్యుత్తు వెలుగులు

కలికిరి, అక్టోబరు 25, ప్రభాతవార్త:



కలికిరి మేజర్ పంచాయతీలో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈవో అశోక్ పంచాయతీలో నూతన లైట్లు ఏర్పాటు చేయించి విద్యుత్తు వెలుగులు నింపుతున్నారు. పంచాయతీలో గత నెలలుగా వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఈవో పంచాయతీలో నిత్యం పర్యటిస్తూ వీధిలైట్లు ఏర్పాటు, మంచినీటి సౌకర్యం, పారిశుద్ధ్యంపై తమ సిబ్బందితో పనులు ముమ్మరం చేయిస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామీణ ప్రజలు అశోక్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## నూతన సబ్ స్టేషన్‌కు విద్యుత్తు పునరుద్దరణ



కలికిరి, అక్టోబరు 25, ప్రభాతవార్త:

మండలంలోని గుట్టపాలెం పంచాయతీ పి.బొమ్మేపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు సబ్‌స్టేషన్‌కు శుక్రవారం అన్నమయ్య జిల్లా ఉన్నతాధికారులు సందర్శించి విద్యుత్తును పునరుద్దరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఈఎంఆర్‌టీ రమేష్, టెక్నీషియన్ దామోదర్, శ్రీనివాసులు, డీపీఈ దామోదర్, ఆపరేషన్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, డీఈఈ అవమీర్‌బాషా, రమేష్‌బాబు, డీఈలు రెడ్డికుమార్, జ్ఞానేశ్వర్, వసంతరెడ్డి, సుబ్రమణ్యం రాజు, శివయ్య, ముజిబర్ రెహమాన్, ఏఈ రాజశేఖర్ తది

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

రాజంపేట,అక్టోబర్ 25,ప్రభాతవవార్త :



కడప చెన్నై ప్రధాన రహదారి ఊటుకూరు వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గామపడ్డాడు. ఈ సంఘటనలో రైల్వే కోడూరు అయ్యావారిపల్లెకు చెందిన తుర్రా విక్రమ్ (25) తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు రాజంపేట సత్య షోరూంలో మేనేజర్‌గా పని చేస్తూ విధుల నిమిత్తమై ఇంటికి వచ్చి రాజంపేటకు వెళుతుండగా ఊటుకూరు వద్ద స్కూటీలో నిలబడి ఉండగా తిరుపతి నుంచి బళ్ళారి వెళుతున్న లారీ వెనక నుంచి డీ కొనడంతో ఎడమ కాలు తెగిపోయింది. ఇంతలో లారీలో ఉన్న డ్రైవర్లు పారిపోయేందుకు ప్రయత్నించగా గ్రామస్థులు పట్టుకొని దేహశుద్ది చేసి పోలీసులకు సమాచారం అందించారు. గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం తిరుపతి రూయా ఆసుపత్రికి తరళించి కేసు నమేదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాజంపేట పోలీసులు తెలిపారు.

## బిజెపి పార్టీ సదస్యతా అభియాన్ సభ్యత్వ నమోదు



లక్కిరెడ్డిపల్లె,అక్టోబర్ 25, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ సదస్యతా అభియాన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని మోదం వీరాంజినేయ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లె కార్యాలయంలో ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందగజపతిరాజు మాట్లాడుతూ నరేంద్రమోడీ దార్శనికతను, అభివృద్ధి దృక్పథాన్ని అవినీతి రహిత పాలనను చూపి పలువురు నాయకులు, ప్రజలు ప్రతి ఒక్కరు కూడా సభ్యులుగా చేరడానికి అవకాశం కల్పిస్తున్నారు. అసెంబ్లీ పరిధిలోని ఏడు మండలాల్లో ఈ సభ్యత్వ నమోదు రథాలు తిరుగుతున్నాయి. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రపంచంలో అత్యంత ఎక్కువ సభ్యులు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీలో ప్రతి ఒక్కరు చేరి పార్టీలో కుటుంబ సభ్యులుగా చేరవలసిందిగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి అసెంబ్లీ కో కన్వీనర్ నిర్మల్ కుమార్, మండలాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, సుబ్బరాయుడు, హనుమాన్ నాయక్, దేరంగుల సురేంద్ర, ధీరజ్, నందగోపాల్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

ఓబులవారిపల్లె, అక్టోబరు 25, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఆయన తనయుడు సాయి వికాస్‌రెడ్డిలు అన్నారు. ప్రభాతవార్తతో మాట్లాడుతూ రూ.27.48 కోట్లతో రహదారి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే పెండింగ్‌లో సీసీ రోడ్లు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రైతు సంక్షేమానికి పేద ప్రజల అభ్యున్నతికి విద్యార్థుల భవితవ్యం కోసం కోట్లాది రూపాయలు నిధులు సేకరించి అంచలంచెలుగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం నాయకత్వం అభివృద్ధిలో ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా తెలిపారు.

## ఓపెన్ స్కూల్‌ని సద్వినియోగం చేసుకోండి

- స్టేట్ కోఆర్డినేటర్ అక్బర్ ఆలీ



గాలివీడు, అక్టోబర్ 25(ప్రభాతవార్త):

సార్వత్రిక విద్యాపీఠం ఓపెన్ స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్ అక్బర్‌ఆలీ విజ్ఞప్తి చేశారు. ఓపెన్ స్కూల్ ని ర్వహణపై సంబంధిత గాలివీడు బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాల అడ్మిషన్లపై శుక్రవారం ఆయన సమీక్షించారు. 2024-25 విద్యా సంవత్స రానికి సంబంధించి పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రెండు వేల అడ్మిషన్లు పూర్తయ్యాయని ఈ సంఖ్య మరింత పెంచేలా కృషి చేయాల న్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరాజు మాట్లా డుతూ రూ.200 అపరాధ రుసుంతో ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు రూ.500 అపరాధ రుసుముతో ఈ నెల 30, 31వ తేదీలలో దరఖా స్తులు చేసుకోవచ్చన్నారు. పదవ తరగతిలో చేరడానికి 14 సంవత్సరాలు నిం డిన వారు, ఇంటర్మీడియట్‌లో చేరడానికి పదవ తరగతి పాసై 15 సంవత్స రాలు నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో గాలివీడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గేశ్వరరాజు, మొహజద్దీన్‌బాషా, కోఆర్డినేటర్ నాగరా జు, మహేశ్వరయ్య, మధుమతి, శివానంద్, శివారెడ్డి, రమణయ్య, వెంకట య్య, నిర్మలాదేవి, ఫైరోజ్, షబానా, సుబ్బరాయుడు, మధుమతి, శివానా యక్, శివారెడ్డి,

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం

-రెండు కోట్ల పనులకు భూమి పూజ



రైల్వేకోడూరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త:

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్దిని ముఖ్య ఉద్దేశంతో అభివృద్దిని ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అన్నారు.శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని మైసూర్ వారి పల్లె గ్రామాల్లో రెండు కోట్ల రూపాయల వ్యయవంతో డ్రైనేజీ కాలువల పనులు తదితర పనులకు ఇన్చార్జి రూపానంద రెడ్డి ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మిమ్మలు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం రూపానంద రెడ్డి అరవ శ్రీధర్ లో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మైసూర్ వారి పల్లి గ్రామ సభకు వచ్చిన సందర్భంలో గ్రామానికి మౌలిక వసతులుగాను రెండు కోట్ల రూపాయలు మంజూరు చేసిన విషయం విధితమే ఈ నేపథ్యంలో శుక్రవారం ఘనంగా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధులై వీరు ఇరువురు పనిచేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వం ఎంతో మేలు అని రాష్ట్ర ప్రజలు ఉమ్మడి ప్రభుత్వాన్ని కొనొయాడుతున్నారని అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఉమ్మడి ప్రభుత్వం సత్తా చాటుతామని అన్నారు.అనంతరం ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మలును మైసూరు వారి పల్లె గ్రాయ సరిహద్దు నుండి పూలమాలతో శాలువాతో ఘనంగా స్వాగతం పలుకుతూ ఘనంగా వారి ఇరువురిని గజమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంయుక్త, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర,పి సి ఎన్ బ్రదర్స్, కొండేటి వెంకటరమణ,సూరపరాజు పల్లి మాజీ సర్పంచ్ సుబ్బరాజు, గూనిపాటి రాయుడు, గడికోట సుబ్బరాయుడు, తళ్లెం రమణారెడ్డి, కట్టా గుండయ్య నాయుడు, సాలవ రమణ రాజు, తిరుపతి శేఖర్ సుబ్బరామిరెడ్డి బత్తిన వేణుగోపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్ రాజు,మాజీ మండల అధ్యక్షులు గంగరాజు వెంకటేశ్వరరాజు తో పాటు అధికారులు ఎంపీడీవో నాగార్జున, పంచాయతీరాజ్ డి ఈ బాల నరసింహులు,భాషా ఉమ్మడి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో ప్రతి ఇక్కరూ భాగస్వామ్యం కావాలి



ములకలచెరువు, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

నేటినుంచి చేపట్టనున్న టిడిపి సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తంబళ్ళపల్లె టిడిపి ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మొలకలచెరువు టిడిపి పార్టీ కార్యాలయంలో తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ దాసరిపల్లె జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు తెలుగు దేశం పార్టీ సభ్యత్వం పొందేలా చేయాలని తెలిపారు. నియోజకవర్గం పార్టీ సభ్యత్వంలో జిల్లాలో ముందుండాలన్నారు. సభ్యత్వ రుసుమతో నమోదు చేసుకొన్న కార్యకర్తలకు రూ.2లక్షల ప్రమాదభీమాను రూ.5లక్షలకు పెంచామన్నారు. ఈ సమావేశంలనో రాష్ట్ర సివిల్ సప్లై కార్పోరేషన్ మెంబర్ పర్వీన్ తాజ్, టిడిపి రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి తులసీదర్‌నాయుడు, టిడిపి రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ కెవి.రమణ, మాజీ సర్పంచ్ ఎర్రగుడి సురేష్, శ్రీనాథ్‌రెడ్డి, మస్తాన్, విశ్వనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రెడ్డప్పరెడ్డి, సిద్దమ్మ, రాఘవరెడ్డి, కట్టా సురేంద్ర నాయుడు, చంద్రమోహన్‌రెడ్డి, దేరంగుల నారాయణ, రాఘవరెడ్డి, మండల స్తాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప జిల్లా క్రికెట్ టీంకు ఏడుగురు జమ్మలమడుగు విద్యార్థులు ఎంపిక

జమ్మలమడుగు, అక్టోబరు 25, ప్రభాతవార్త:

కడప జిల్లా క్రికెట్ టీంకు జమ్మలమడుగు పట్టణానికి చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలోని కృష్ణ క్రికెట్ కోచింగ్ సెంటర్‌లో కోచింగ్ పొందుతున్న నలుగురు విద్యార్థులు అండర్-17 విభాగంలో షేక్ మహ్మద్ సల్మాన్, వెంకట గిరీష్, లక్కీ, రేవంత్, అండర్-14లో రామ్‌చరణ్, ఇర్ఫాన్, ప్రత్యూష్‌లు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీ నుంచి జిల్లా పోటీల్లో కడప జిల్లా టీం నుంచి జమ్మలమడుగు విద్యార్థులు పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయి క్రికెట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని జిల్లా పోటీలకు ఎ ంపికైన విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు.






## ఆదిత్య కళాశాలలో విద్యార్థులకు సెమినార్

మదనపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

పట్టణంలోని పుంగనూరురోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బిటెక్ మూడవ సంవత్సరం చదువువున్న విద్యార్థులకు కెరీర్‌పై సెమినార్‌ను నిర్వహించారు. ఈ సెమినార్‌కు జితేంద్ర లింకాబుక్ ఆఫ్ రికార్ప్సు వారు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు కెరీర్‌లో ఎలా ముందుకెళ్ళాలో వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.లింగారెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఎన్నో సెమినార్లలో పాల్గొని ఇక్కడ చెప్పే విషయాలను ఎలా మలుచుకోవాలని తెలుసుకొని భవిష్యత్తులో ముందుకెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, వివిధ విభగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పటిష్టంగా చేపట్టాలి

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టాని ఎమ్మెల్యే షాజహన్‌బాషా పిలుపునిచ్చారు. నేడు శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వం తీసుకోనున్నారని అటు పిమ్మట రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కార్యాలయాల్లో ఎమ్మెల్యేలు పార్టీసభ్యత్వం తీసుకొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని రామసముద్రం, నిమ్మనపల్లె, మదనపల్లె రూరల్, పట్టణంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలసి ఎమ్మెల్యే నివాసం వద్ద పార్టీ కార్యాలయంలో 11గంటలకుహాజరై సభ్యత్వ నమోదులో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పిలుపుని చ్చారు.

## మదనపల్లెలో పేలిన ఎలక్ట్రిక్ బైక్



పూర్తిగా కాలిపోయిన బైక్



చార్జింగ్ పెట్టడంతో మంటలు పెద్దవైన దృశ్యం

మదనపల్లెక్రైం, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

మదనపల్లెలో చార్జింగ్ పెట్టిన ఎలక్ట్రిక్ బైక్ గురువారం అర్ధరాత్రిలో పేలినట్లు అగ్నిమాపక అధికారి శివప్ప తెలిపారు. దేవతానగర్‌లో ఎలక్ట్రిక్ బైక్ కాలిపోతోందని సుబ్రమణ్యంరెడ్డి ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేశారన్నారు. దీంతో ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే బైక్ పూర్తిగా కాలిపోయిందని, సుమారు రూ.1.50లక్షలు నష్టం జరిగినట్లుగాబాధితుడు వాపోయాడు.

## ప్రకృతి వ్యవసాయంపై ఆదిరెడ్డి పల్లి గ్రామంలో రైతులకు శిక్షణ



మైదుకూరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త:

కృషి విజ్ఞాన కేంద్రం ఒనొపెంట ప్రకృతి వ్యవసాయం పై ఆదిరెడ్డి పల్లి గ్రామంలో కెవికె ఒనిపెంట వారు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.కెవికె సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి యం.బాలకృష్ణ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఘన జీవామృతం యొక్క తయారీ విధానాన్ని మరియు దాని ఉపయోగాలు తెలియజేశారు.దీని కొరకు ఆవు పేడ 100 కేజీ,ఆవు మూత్రం తగినంత,శనగపిండి 2 కేజీ,బెల్లం 2 కేజీ, పుట్టమన్ను 1 కేజీ అన్నిటిని బాగా కలుపుకొని పిడకలుగా పేడలతో ఆరబెట్టాలి. పది రోజుల తర్వాత ఈ తయారు అయిన ఘన జీవామృత పిడకలను పొడిగా చేసుకొని వేపచెక్క లేదా గానుగ చెక్కలో కలుపుకొని వాడడం వలన మొక్కకు కావలసిన పోషకాల లభ్యతతో పాటు భూస్థితి గతులు చక్కబడుతాయి.భూ పంటలకు వాడే రసాయన ఎరువుల స్థానంలో ఈ ఘనజీవామృతాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇందులో ఏపీ సీఎన్ ఎఫ్ మాస్టర్ ట్రైనర్లు ఓబయ్య, ఆది నారాయణ వెంకటరామయ్య,ప్రజ్వని కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీ విద్యా రాణి, డాక్టర్ ఎస్ ఫిరోజ్ హుస్సేన్ 25 మంది రైతు సోదరులు మరియు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## యువరాజ్‌కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు




అవార్డును అందుకొంటున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్‌కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్‌కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును బహుకరించారు. రాష్ట్రస్థాయి ఇండియన్ సొసైటీఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఐఎస్‌టిఈ 2024కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును కర్నూల్‌లోని పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో జేఎన్‌టియు అనంతపురం వైస్ ఛాన్స్‌లర్ ప్రొపెసర్ సుదర్శన్‌రావు చేతుల మీదుగా ఆయన అందుకొన్నారు. ఇదే కార్యక్రమంలో బిటెక్ త్రిబుల్‌ఈ చదివిన కాగితి భార్గవికి బెస్టు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విద్యార్థిగా 2023 అవార్డు, కంప్యూటర్ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థి కార్తిక్‌కోవిద్ బెస్టు స్టూడెంట్స్ ఇన్నోవేటర్ 2023 రాష్ట్ర అవార్డులను అందుకొన్నారు. ఈ ఏడాది మూడు అవార్డులను దక్కించుకోవడం గర్వించదగ్గ విషయమని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. వారిని కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, అధ్యాపకులు అభినందించారు.

## విద్యార్థికి గాయాలు

గాలివీడు, అక్టోబర్ 25(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థి రేహాన్ తలకు గాయాలయ్యాయి. తోటి విద్యార్థుల కథనం మేరకు.. శుక్రవారం పాఠశాలకు వెళ్లిన రేహాన్ తరగతి గదిలో ఉండగా ఉపాధ్యాయుడు రైటింగ్ ప్యాడ్‌తో కొట్టడం వలన తీవ్ర రక్తస్రావం కావడంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయగా నాలుగు కుట్లు పడ్డట్టుగా సమాచారం. అయితే అలాంటిదేమీ లేదని విద్యార్థుల తోపులాటలో స్వల్ప గాయాలయ్యాయని ప్రధానోపాధ్యాయులు చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా సెప్టెంబర్ 15వ తేదీన ఇదే పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఓ విద్యార్థిని చితకబాదిన ఉదంతం జిల్లా విద్యాశాఖ అధికారుల వద్దకు వెళ్లి తల్లిదండ్రులను బుజ్జగింపులతో కేసులు లేకుండా రాజీ చేసిన ప్రయత్నం మరువకముందే మరో ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో బాయ్స్ హైస్కూల్‌లో జరుగుతున్న వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన మొదలైంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా విద్యాశాఖ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# డ్వాక్రా సంఘాల మెప్మా అర్బన్ మార్కెట్ ఏర్పాటు





మైదుకూరు,అక్టోబర్ 25,ప్రభాతవార్త:

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ -మెప్మా మైదుకూరు మున్సిపాలిటీ డ్వాక్రా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో కడప రోడ్డు ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో మెప్మా అర్బన్ మార్కెట్ ఏర్పాటును మున్సిపాలిటీ చైర్మన్ మాచనూరు చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్లో ఏర్పాటు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. పట్టణ ప్రాంతంలోని స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థిక ప్రగతికి ఇవి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కె.జి య జాస్లిన్, మెప్మా కమ్యూనిటఅ ఆర్గనైజర్స్ వై.పి.పుల్లయ్య.పి.వి రమణమ్మ, టీ.ఎల్.ఎఫ్.ఓ.బిలు ఆర్పి మరియు ఎస్.ఎల్.ఎఫ్.ఆర్.పిలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తాండాలు రామాలయ నిర్మాణానికి భత్యాల భరోసా



రాజంపేట,అక్టోబర్ 25,ప్రభాతవవార్త :

రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం సింగంపల్లె పంచాయితీలోని ప్రకాశ్ నగర్ గిరిజన తాండాలో రామాలయాన్ని నిర్మించేందుకు మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్రాయుడు బరోసానిచ్చిరు. ఇటీవల గ్రామంలో పర్యటించిన ఆయనకు ఆ తాండా ప్రజలు రామాలయ గుడి లేదని పందిరి వేసుకొని పటం పెట్టుకొని పూజించుకుంటున్నామని ఏన్నికల్లో వచ్చిన నాయకులు కొన్ని దశాబ్దాలుగా హామీలివ్వడం తప్ప గుడి నిర్మాణానికి సహకరించిన దిక్కులేరని తెలిపారు. దీంతో బత్యాల స్పందించి తన స్వంత నిధులతో రామాలయాన్ని పూర్తిగా నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం నిర్మాణం పనులు మంచి రోజు చూసి ప్రాపంభించేందుకు ఇసుక, కంకర సామగ్రిని తోలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రైల్వే కోడూరు, రాజంపేట నియోజకవర్గాల్లో పేదలున్న గుడికి నోచుకోని గ్రామాల్లో తన స్వంత నిధులతో 80 గుడులు నిర్మించానన్నారు. ప్రకాశ్ నగర్లో ప్రారంభించమోయే గుడి 81 వది అని తాను నిర్మించిన గుడులు ఎవరికీ తెలియవని ఏ గుడి పైనా తన పేరు లేదని కుడి చేత్తో చేసిన పని ఎడమ చేతికి తెలియకుండా చేశానని పేదలంటే తనకు ప్రాణమని తెలియజేశారు.

## ఎస్సార్ఐటిలో జాతీయ స్థాయి మేనేజ్మెంట్ ఫెస్ట్




ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

సాయి రాజేశ్వరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు జాతీయ స్థాయి మేనేజ్మెంట్ ఫెస్ట్ "ఉటోపియా-2కె24" నిర్వహించబడిందని ప్రిన్సిపాల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ ఫెస్టిల్ పాల్గొనడానికి ఎంబీఏ చదివే ప్రతి విద్యార్థి అర్హులేనని, ఇందులో లీడర్షిప్ లీగ్, హెచ్ఆర్ గేమ్, మార్కెటింగ్ మైండ్స్, బిజినెస్ ప్లాన్, బిజినెస్ క్విజ్ ఈవెంట్స్ నిర్వహించబడి విజేతలుగా ఎంపికైన వారికి(టీమ్)కు ప్రథమ బహుమతి రూ.2వేలు, ద్వితీయ బహుమతి రూ.1500, తృతీయ బహుమతి రూ.1000తో పాటు కన్సలేషన్ బహుమతులు, సర్టిఫికెట్స్ ఇవ్వబడుతుందని ఎంబీఏ హెచ్ఓడి షబానాబి తెలిపారు. ఈ ఫెస్ట్కు వివిధ ప్రాంతాల కళాశాలల నుండి 110మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా కడప యోగివేమన యూనివర్సిటి, బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంటన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.పి సరిత వ్యవహరించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వైస్ ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎస్సార్ఐటి కళాశాల ప్రతి సంవత్సరం ఇటువంటి ఫెస్ట్ నిర్వహిస్తుందన్నారు. చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు బ్రతుకు తెరువు కోసం శారీరక కష్టం చేసేవారని ప్రస్తుత పరిస్థితులలో మేధస్సుతో ఉపాధి పొందవచ్చని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణఅతో కష్టపడి చదవాలని అన్నారు. ఫెస్ట్లో పాల్గొన్న విద్యార్థులకు వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

## వైయస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

యోగివేమన యూనివర్సిటీ వార్షిక కాలేజీయేట్ బ్యాడ్మింటన్ పోటీలు బద్వేల్లోని యస్.బి.వి.ఆర్ కాలేజీలో బుధవారం నిర్వహించగా, ఈ పోటీలలో జిల్లాకు సంబంధించిన వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు సుమారు 100మంది పాల్గొన్నారు. హోరాహోరిగా జరిగిన ఈ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రొద్దుటూరుకు చెందిన వై.యస్.ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు యూనివర్సిటి స్థాయిలో ప్రతిభ కనబరిచారు. బ్యాట్మెంటన్ ఉమెన్స్ డబుల్స్లో జయశ్రీ(4ఈసీఈ), వాణి(3సీఎస్ఈ), మానస మొదటి స్థానం సాధించారు. అలాగే బ్యాట్మెంటన్ ఉమెన్స్ సింగిల్స్లో నిరీష(3సీఎస్ఈ), ద్వితీయ స్థానం సాధించింది మరియు బ్యాట్మెంటన్ మెన్స్ డబుల్స్లో గోపాల్(4సిఎస్ఈ), రవితేజ(4ఎంఎంటి), వర్షిత్(3ఎంఈ), తృతీయ స్థానం సాధించారు. ఇందులో భాగంగా చెన్నైలో జరిగే ఇంటర్ యూనివర్సిటి పోటీలకు యోగివేమన యూనివర్సిటి వైయస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన వర్షిత్ అనే విద్యార్థి ఎంపిక అయ్యారు. ఈ విజయాల పట్ల కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య జయరామిరెడ్డి విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్లనే కాకుండా ఇలాంటి క్రీడలలో పాల్గొంటే శారీరక ధృడత్వం మరియు మానసిక వికాసానికి ఈ క్రీడలు ఎంతో తోడ్పడతాయని వివరించారు. కావున విద్యార్థులు వారి కాలేజి సమయాన్ని క్రీడలకు వినియోగించుకోవాలసిందిగా కోరారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాలలో కళాశాల డీన్ ఆచార్య రమణయ్య, వివిధ డిపార్ట్మెంట్ విభాగధిపతులు మరియు ఫిజికల్ డైరెక్టర్ యన్.రఘునాధ రెడ్డి, సపోర్టింగ్ సిబ్బంది, ఏ.రాజశేఖర్, పి.ప్రకాష్ రెడ్డి, పి.ధన సూధన్ రెడ్డి, పి.రామదాసుని కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు.



## విజిలెన్సు అవేర్నెస్ వీక్-2024- వకత్వ పోటీ

కడప, అక్టోబరు 25 ప్రభాతవార్తః

కడప జిల్లాలోని కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో అక్టోబర్ 25న ఐఈటీఈ స్టూడెంట్ ఫోరం మరియు పవర్గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా విజిలెన్సు అవేర్నెస్ వీక్-2024లో భాగంగా వకత్వ పోటీ విజయవంతంగా నిర్వహించబడింది. ఈకార్యక్రమానికి పవర్గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కడపవారు ఆహ్వానించి దేశం అభివద్దికి నైతికత సంస్కతి అనే ప్రధాన థీమ్ పై విద్యార్థులలో అవగాహన పెంపొందించారు. ఈపోటీలో విద్యార్థులు చురుకైన ప్రదర్శనతో పాల్గొన్నారు. పోటీకి జట్లుగా పవర్గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి శ్రీఎహెచ్వి కుమార్, ఉప ప్రధాన నిర్వహణాధికారి పి.విజయ్రాజ్ శేఖర్, చీఫ్ మేనేజరు ఎం.ప్రమోద్కుమార్, డిప్యూటీ మేనేజరు వ్యవహరించారు. విజిలెన్సు అవేర్నెస్ వీక్ సందర్భంగా నిర్వహించిన ఈకార్యక్రమం విద్యార్థుల్లో నైతికత, అవినీతి నివారణపై అవగాహన కల్పించడంలో విజయవంతమైంది. ఇందులో భాగంగా కార్యక్రమంలో పాల్గొనే విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి విన్నర్ బి.హరి రూ.2500 క్యాష్ ప్రైజ్ మని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెయస్ఆర్ఎం ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి, కల్చరల్క్లబ్ కోఆర్డినేటర్ వి.సుబ్బరాయుడు, ఈసీఈ డిపార్టుమెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీపీజీ సెట్ 2024 సక్సెస్మీట్

కడప, అక్టోబరు 25 ప్రభాతవార్తః

కేఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ విజయవంతంగా నిర్వహించిన కేజీపీజీ సెట్ 2కె24 ఈసంవత్సరం ఏప్రిల్ నెలలో నిర్వహించిన పరీక్ష ఫలితాల సక్సెస్ మీట్ కెఓఆర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈసందర్భంగా కందుల విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్రెడ్డి ఈసందర్భంగా విద్యార్థులను అభినందించారు. ప్రథమ ర్యాంకర్ షేక్ జైబాకు ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. కార్పోరేట్ పోటీకి కావాల్సిన టెక్నికల్ అనాలసిస్ నాలెడ్జ్ మరియు బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్ అకాడమి ఎక్సలెన్స్ స్కిల్స్, కెరీర్ గైడెన్సీపై అవగాహన అవసరం అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుత మార్కెట్కు కావాల్సిన స్కిల్స్ అందించేందుకు ముందుంటామని తెలిపారు. టీచింగ్, నాన్టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి



ముద్దనూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విషజ్వరాలు వచ్చిన 6వ వార్డ్(ఎల్యం కాంపౌండ్)లోని మురికి నీరు నిల్వ ఉన్న పెద్ద కాలువను ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఉమా మహేశ్వర రావు శుక్రవారం నాడు సందర్శించారు. కాలువలో మురికి నీరు, ఆ ప్రాంత ప్రజలు తిని పారవేసిన వేస్టేజ్ వలన నీరు ప్రవహించుకుండా నిల్వ ఉన్న ప్రాంతములో ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి షేక్ కరిష్మాతో కలిసి పరిశీలించడం జరిగింది. గ్రామానికి చెందిన ప్రజలతో మాట్లాడటం జరిగింది. కాలువలో ఆయిల్ బాల్స్ వేయించడం జరిగింది. పంచాయతీ అధికారులతో మాట్లాడి కాలువలో నిల్వ ఉన్న మురికి నీరు పారుదల జరిగేటట్లు చూడాలని సూచించారు. విశజ్వరాలు వచ్చి కోలుకున్న వారి కుటుంబ సభ్యులను వారి ఇంటి వద్దకు వెళ్లి ఆయన పరామర్శించారు. 6వ వార్డ్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. పంచాయతీ మజ్దూర్స్ బ్లీచింగ్ సున్నం కలిపి అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలలో చల్లాలని ఆదేశించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలను జిల్లా వైద్యాధికారి కరిష్మా, మలేరియా సబ్ యూనిట్ అధికారులు లక్ష్ముమయ్య, ప్రసాద్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ప్రతి రోజు ఈ ప్రాంతములో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని జిల్లా అధికారి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శోభా కుమారి, ల్యాబ్ టెక్నీషీయన్ జాసన్, ఫార్మాసిస్ట్ జగదీష్, ఏయన్ఎం ఇందిరమ్మ, హెల్త్ అసిస్టెంట్ ఓబులేసు, పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్మికులు, ఆశా కార్యకర్తలు భారతి, నీలవేణి, విజయలక్ష్మి, చంద్రబాయ్, సంధ్య, 6వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ రంగ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పట్టించుకోండి

### విద్యుత్ మంత్రికి ఎపి పవర్ ఎంప్లాయిస్ యూనియన్ వినతి

యర్రగుంట్ల, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

విద్యుత్ ఉద్యోగుల, కాంట్రాక్టు కార్మికుల దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు రెండు డి.ఏలు పెండింగ్లో ఉన్నాయన్నారు. అలాగే పి.ఆర్.సి బకాయిలు ఆలస్యమౌతున్నాయని పరిష్కరించాలని మంత్రి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. విద్యుత్ సంస్థలో వేలాది కింద స్థాయి పోస్ట్ ఖాళీగా ఉన్నాయని ఉన్న ఉద్యోగుల మీద రోజు రోజుకు పనిభారం పెరుగుతున్నదని అన్నారు. ఖాళీ పోస్టులను ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో భర్తీ చేయాలని కోరారు. పర్మెనెంట్ ఉద్యోగులు చేయాల్సిన ప్రమాద పనులు సైతం కాంట్రాక్టు కార్మికులతో చేయిస్తున్నారని కావున అన్ని విధాల అనుభవము కలిగిన కాంట్రాకర్టు కార్మికులతో ఖాళీ పోస్టులు భర్తీ చేసి విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించవచ్చని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ నాయకులు మోహన్ రావు, శంషేర్ వలి ఉన్నారు.



## వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీలను పర్యవేక్షిస్తున్న ఎస్ఐ రవీంద్రబాబు

లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లె మండల కేంద్రంలోని స్థానిక విశ్వభారతి పాఠశాలలో ఎస్ఐ రవీంద్రబాబు ఆధ్వర్యంలో 8,9,10వ తరగతి విద్యార్థులకు సైబర్ క్రైమ్పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎక్కువ మంది ప్రజలు సైబర్ క్రైమ్ బారిన పడుతున్నారని, సైబర్ క్రైమ్ అంటే ఆన్లైన్లో మనకు తెలియకుండానే మన బ్యాంకు ఖాతా నుంచి నగదును అపహరించడం, అలాగే మనం గోప్యంగా ఉంచుకున్న సమాచారాన్ని దొంగలించడం లాంటివి జరుగుతున్నాయన్నారు. కాబట్టి యువత చిన్న వయసు నుంచే సైబర్ క్రైమ్లపై అవగాహన కలిగి ఉండేందుకు వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్. రామచంద్రయ్య, హెడ్మాస్టర్, ఆర్. రవీంద్ర, హెడ్ కానిస్టేబుల్, రాంప్రసాద్ యాదవ్, కానిస్టేబుల్, సుబ్రమణ్యం, పాఠశాల ఉపాధ్యాయులు దర్బార్, ధనుకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరజవాన్ కుటుంబానికి అండగా ఉంటాం



బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

చత్తీస్ఘడ్ మిజపూర్, ఇండో టిబెటన్ బార్డర్లో మావోయిస్టు బాంబు దాడిలో మృతి చెందిన కొడవటికంటి వీరజవాన్ రాజేష్ కుటుంబాన్ని మండల సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తాను వచ్చినట్లు అమరవీరుల దినోత్సవంలో భాగంగా ఆ కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అన్ని విధాలా సహకారం అందించి పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు. ఈయన వెంట కానిస్టేబుల్ ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జెఐయూ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొంటున్న కేఎస్ఆర్ఎం విద్యార్థి

కడప, అక్టోబర్ 25, ప్రభాతవార్త:



ఈనెల 26 నుండి చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటి నిర్వహించే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటి బ్యాడ్మింటన్ పోటీలలో కేఎస్ఆర్ఎం విద్యార్థి ప్రాతినిధ్యం వహించడం సంతోషంగా ఉందని కళాశాల ఎండికే చంద్రబాబు రెడ్డి, కరస్పాండెంట్ రాజేశ్వరి పేర్కొన్నారు. గడిచిన నెల కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన బ్యాడ్మింటన్ ఎంపికలో పాల్గొని జేఎన్టీయూ అనంతపురం తరపున ఎంపికైన 7మంది క్రీడాకారులలో కేఎస్ఆర్ఎం కళాశాల విద్యార్థి ప్రాతినిధ్యం వహించడం పట్ల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ సంతోషం వ్యక్తం చేశారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



బద్వేలు అర్బన్, అక్టోబరు 25( ప్రభాతావార్త):

వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రసేన గుప్తా వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని అమ్మవారిశాలలో పలువురు దాతల సహకారంతో నిరుపేద వైశ్యులకు అన్ని రకాల నిత్యావసర సరుకులను ఆ సంఘం అధ్యక్షులు మేధాహల్ భార్గవ్, సెక్రటరీ సుధాకర్, వనితాక్లబ్ అధ్యక్షురాలు అక్కిశెట్టి జ్యోతిర్మయి, సెక్రటరీ పబ్బతి శ్రీదేవి లతో పాటు పలువురు కమిటి సభ్యులచేతుల మీదుగా సరుకులను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ కోడైరెక్టర్ దొంతంశెట్టి జయకుమార్ మాట్లాడుతూ వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రసేనగుప్తా వర్ధంతిని పురస్కరించుకుని జాతీయ స్థాయిలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, కల్వకుంట్లచంద్రసేన గుప్తా స్థాపించిన వాసవి, వనితా క్లబ్ ద్వారా అనేక రాష్ట్రాలలో నిరుపేద వైశ్యులకు అవసరమైన నిత్యావసర సరుకులు, ఉచిత మెగా వైద్యశిబిరాలు, మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు చేపట్టడం జరిగిందన్నారు. చంద్రసేన గుప్త ఆయన సాధనకు ప్రతి ఆర్యవైశ్యుడు కృషిచేసి అర్హుల అవసరాలు తీర్చాలని తెలిపారు. వారి ఆశీస్సులే మనకు అండగా నిలుస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఉచిత మందులు పంపిణీ

బద్వేలు అర్బన్, అక్టోబరు 25( ప్రభాతావార్త):

ఆవోపా కమిటి అధ్యక్షులు నూకలరెడ్డెయ్య, సెక్రటరీ సివి.నాగేశ్వరరావు మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో రెక్సర్ ఫార్మా కంపెనీ వారి సహకారంతో శుక్రవారం పట్టణంలోని ఆనందనిలయం నిరాశ్రయుల వసతిగృహంలోని అనాథ వృద్దులకు వారికి అవసరమైన అన్ని రకాల ఉచిత మందులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆవోపా కమిటి ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా నిరుపేద వైశ్యులకు ప్రతి నెలా ఉచితమందులు అందజేయడమే కాకుండా కులమతాలకు అతీతీతంగా ఉచిత మెగా వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులు కూడా అందజేయడం జరిగిందన్నారు. అనాద వృద్దులను దృష్టిలో ఉంచుకుని వారికి ఉచితంగా మందులు అందజేశారన్నారు. అనంతరం ఆసరా కోల్పోయిన అనాథవృద్దులను ఆప్యాయంగా పలకరించి అనాథవృద్దులకు ఆవోపా కమిటి ఎల్లవేళ్లలా సహకారం అందిస్తుందన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు రవికుమార్ సేవలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ తులసి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు పైడిమర్రి సుబ్రమణ్యంతో పాటు పలువురు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు



గ్రామసభల్లో ప్రసంగిస్తున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలో ఇటీవల జరిగిన రీ సర్వేలో ఏర్పడ్డ భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ దనాంజయనేయులు తెలిపారు. మండలంలోని నిమ్మనపల్లె గ్రామ పంచాయితీకి స్థానిక వారపుసంతలో శుక్రవారం రీ సర్వేలో ఏర్పడ్డ భూసమస్యల పరిష్కారానికి గ్రామ సభ ఏర్పాటు చేసినట్లు ఇటీవల రీసర్వే పొందిన 4675ఎకరాల రీ సర్వేకోసం చేర్పులు, మార్పులు చేసుకునేందుకు గ్రామ సభలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి షిరాజ్, ఆర్ఐ రామ్ప్రసాద్, మండల సర్వేయర్ గోఫి, సచివాలయ సర్వేయర్లు ఇంతియాజ్, మంజునాథ్, విఆర్ఓలు శ్రీనివాస్, మంజునాథ్, తులసి, శివకుమార్, గ్రామ కార్యదర్శి వెంకటరమణారెడ్డి, సర్పంచ్ పాపులమ్మ, మాజీ సర్పంచ్ శ్రీరాములు, అర్జీదారులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

సమగ్ర నూతన యాజమాన్య పద్దతులతో సాగుచేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయశాఖ సైంటిస్టు బాలాహుస్సేన్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంగళ్ళు వద్ద ఉన్న భారత్ కళ్యాణ మండపంలో వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మదనపల్లె డివిజన్కు చెందిన 8 మండలాల రైతు సేవా కేంద్రాల సిబ్బందికి సామర్థ్యం పెంపు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. వరి, వేరుశెనగ, మొక్కజొన్న, టమోటా పంటలను నూతన యాజమాన్య పద్దతులను అవలంభిస్తే చీడపీడలు నివారించి అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికాభృద్ది చెందవచ్చునన్నారు. వీటిపై రైతులకు అవగాహన కల్పించాలని ఏఓలు ఆర్సికేల సిబ్బందిని కోరారు. రబీసీజన్లో చేపట్టే పంటల సాగు గురించి ఆయన వివరించారు. మదనపల్లె వ్యవసాయశాఖ ఏడిఏ శివశంకర్, వ్యవసాయ అధికారులు సుచిత్ర, రమేష్రాజు, వెంకటమోహన్, కురబలకోట ఏఓ రాధ, ఎనిమిది మండలాల ఏఓ పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

### 11వ అదనపు జడ్జి ఏ.మహేష్



విద్యార్థులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి మహేష్

పీలేరు, అక్టోబరు 25 ప్రభాతవార్తః

పట్టణంలోని గిరిజన బాలుర గురుకుల ఆశ్రమ పాఠశాలను 11వ అదనపు జడ్జి ఏ. మహేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీచేవారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ చిత్తూరు జిల్లా కోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం న్యాయమూర్తి స్థానిక మదనపల్లె మార్గంలోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ను ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి గురుకుల వసతి గహంలోని సౌకర్యాలు, సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. నిబంధనల మేరకు విద్యార్థులకు అందించాల్సిన ఆహారం విద్యాసామగ్రి, ఇతర సౌకర్యాలు గురించి అక్కడి పిల్లలను అడిగి తెలుసుకుంటూ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్, వసతిగహ సంక్షేమఅధికారిణిలను ఆదేశించారు. న్యాయమూర్తి విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతోపాటు ఆటల్లోను రాణించాలని తెలియజేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లిల్లీ ఫ్లోరెన్స్ని సన్మానించిన ప్రొద్దుటూరు ఎన్జీఓలు

ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:

ఈనెల 23వ తేదిన కడపలో జరిగిన ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ ఎన్నికలలో పోటీ చేసి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన హెడ్ నర్స్ లిల్లీ ఫ్లోరెన్స్ని ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో కార్యాలయం నందు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లిల్లీ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ తనకు ఈ కార్యదర్శి పదవి రావడానికి ప్రధాన కారణం రఘురామిరెడ్డి మరియు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని సహచర ఉద్యోగిణిలతో పాటు జిల్లా నలుమూలల గవర్నమెంట్ ఆసుపత్రిలలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, హెడ్ నర్సులు, జిల్లా ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, వారి కార్యవర్గంతో పాటు అన్ని తాలూకా అధ్యక్షుల సహాయం అందించారన్నారు. అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామని అలాగే చాలా కాలం నుండి పెండింగ్లో ఉన్న నర్సెస్ అసోసియేషన్కు ఎన్నికలు జరగడానికి ముఖ్య కారుకులైన రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పరిష్కారం కానీ ఏపీ నర్సెస్ సమస్యలన్ని కూడ రాష్ట్ర కార్యవర్గం ఏర్పడ్డ తరువాత రాష్ట్ర అధ్యక్షులు మరియు కార్యవర్గం ద్వారా ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ సహకారం తీసుకొని సమస్యల పరిష్కారంలో నా వంతు పాత్ర పోషిస్తా అన్నారు. ఏపీ ఎన్జీఓ అధ్యక్షులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన జిల్లా నర్సెస్ అసోసియేషన్ కార్యవర్గం అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఏపీ ఎన్జీఓ అసోసియేట్ ప్రెసిడెంట్ సదాశివ, కోశాధికారి ప్రమీల, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభంజన రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జయంతి, శివరామానుజం, మధు, నాగరాజు, సంధ్య, ఉమెన్ జాయింట్ సెక్రటరీ సంధ్యారాణి, జాయింట్ సెక్రటరీలు రాజశేఖర్, మహేశ్వరయ్య, ఉమా మహేశ్వర రెడ్డి, దేవమణి, జిల్లా ఆసుపత్రి సిబ్బంది, హెల్త్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

